క్లుప్తంగా

వైద్యపరీక్షలు



లింగాలఘణపురం: మండల కేంద్రంలో గురువారం రాత్రి ఫైలేరియా వ్యాధికి సంబంధించి 300 మందికి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ వ్యాధికి సంబంధించిన బ్యాక్టీరియా మానవుని రక్తంలో రాత్రి వేళల్లోనే ప్రసరించడంతో డాక్టర్ కరుణాకర్‌రాజు ఆధ్వర్యంలో వైద్య బృందం రాత్రి రక్త నమూనాలు సేకరించారు. హెచ్‌ఈఓ రవి, సూపర్‌వైజర్ సురేశ్, హెల్త్ అసిస్టెంట్లు శివాజీ, శ్రీనివాస్, ఏఎన్‌ఎం స్వరూప, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



పాలకుర్తి: ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న పాలకుర్తికి చెందిన చిట్యాల వెంకన్నకు 50 కిలోల బియ్యం, ఇతర వస్తువులను విరాళంగా అందజేశారు. శుక్రవారం అమ్మ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముచ్చింతల రజిని జయంతి సందర్భంగా బియ్యం అందజేశారు. వారి వెంట ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి జీడి హరీష్‌లు ఉన్నారు.

'నిరుద్యోగులతో చెలగాటం'

బచ్చన్నపేట : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేంద్రంగా ప్రశ్నా పత్రాలు లీక్ అవడంతో ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని సామాజిక సేవాకర్త తుప్పతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను లీకేజీ చేసి 30 లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి నెలల తరబడి కోచింగ్‌లు తీసుకొని తీరా ఉద్యోగం వస్తుందన్న ధీమాలో ఉన్న వారికి పేపర్ లీకేజీ వారి నెత్తిన పిడుగు పడినట్లు అయిందన్నారు. ఇకముందు ఇలాంటి లీకేజీలు కాకుండా సరైన పద్ధతిలో పరీక్షలను నిర్వహించి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

కొవ్వొత్తులతో నిరసన



నర్మెట: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తలపెట్టిన తెలంగాణా స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వెకెన్సీస్‌ను పురస్కరించుకుని ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి అంబేడ్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గొరబోయిన సమ్మయ్య, సీనియర్ నాయకులు వంగ విక్రం, గాలి రామకృష్ణ, కార్యకర్తలు రొయ్యల బాలస్వామి, రొయ్యల వెంకటేష్, పులి యాదగిరి, ఎదునూరి శ్రీనివాస్, మార్క్, దేవర చంద్రారెడ్డి, ముదిగొండ అమరేందర్, మేకల రాజు, ఆరె రాజు తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్‌గౌడ్



పాలకుర్తి టౌన్: తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలకుర్తికి చెందిన కమ్మగాని రమేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఘం ఉమ్మడి జిల్లా, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మండల అధ్యక్షుడిగా పనిచేశాడు. సంఘం సంక్షేమం కోసం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు డి కిరణ్‌కుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మొగిలికి, మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

కులంపేరుతో దూషించారని ఫిర్యాదు



బచ్చన్నపేట : మండల కేంద్రానికి చెందిన రాగిశెట్టి మధును అదే గ్రామానికి చెందిన నలుగురు కులం పేరుతో దూషించి, కొట్టారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండతో శుక్రవారం జనగామ ఏసీపీ దేవేందర్ ఇరువురిని విచారణ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్షణికావేశాలతో తొందరపడకూడదని ఆ పరిమాణాలు ఎంత వరకైనా దారి తీస్తాయన్నారు. ఇరువర్గాల వాదనలు విని కేసు గురించి తరువాత ఆలోచిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్సై నవీన్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

పాపవిముక్తికి ఏసు పునరుత్తానం

- ఫాదర్ జాన్ ఫ్రాన్సిస్
- ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

దేవరుప్పుల : మానవాళి పాపాల విముక్తి కోసం సిలువపై ప్రాణాలర్పించి ఏసు పునరుత్తానం చెందారని ఫాదర్ జాన్ ఫ్రాన్సిస్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలయేసు హైస్కూల్‌లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్‌ను సిలువపై వేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారంగా కొలుస్తూ ఆయన మార్గదర్శకాలను ఆచరిస్తే శాంతి సమాజం అనివార్యమన్నారు. ఈ ప్రత్యేక వారంలో క్రైస్తవ భక్తులు విశిష్టతతో ఉండే ఉపవాసాలతో మొక్కులు చెల్లించుకుంటే ఆ కుటుంబాలు సుఖసంతోషాలతో జీవిస్తారని పేర్కొన్నారు. అలాగే కడవెండి, నీర్మాల, రామచంద్రాపురం, సింగరాజుపల్లి, పెద్దమడూరు తదితర గ్రామాల్లో క్రైస్తవ మతగురువులు ఆనంద్, మార్టిన్, ఎస్‌విడి ఫాదర్ ఫ్రాంచీస్, కె.విజయ్‌కుమార్‌రెడ్డి, పాస్టర్ లింగారావు, భద్రుపాల్, జాన్‌పాల్, బర్నాబాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నర్మెట: మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు గుంటూర్‌పల్లి, ఆగాపేట, ఇప్పలగడ్డ తదితర గ్రామాల్లోని ప్రార్థనా మందిరాల్లో సిలువ ఆరాధన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్టియన్ సోదరులు క్రీస్తు శ్రమలను ధ్యానించారు. కార్యక్రమంలో రె.ఫా. అల్లం ఇన్నారెడ్డి, రె.ఫా.అగస్టీన్ రెడ్డి, విచారణ గురువులు పాల్గొన్నారు.



చిల్పూరు : మల్కాపూర్‌లో క్యాథలిక్ సంఘస్తుల పరిశుద్ధ సిలువ యాత్రలో ఎమ్మెల్యే రాజయ్య



దేవరుప్పుల : ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ జాన్‌ఫ్రాన్సిస్



నర్మెట : గుంటూర్‌పల్లిలో

చిల్పూరు : మండలంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తండాల రోడ్లకు మహర్దశ



ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న రమేష్

చిల్పూరు : ఏళ్లుగా తండాలకు రోడ్ల మార్గం లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చొరవతో తండాల రోడ్లకు మహర్దశ వచ్చిందని బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఎస్టీ కోఆర్డినేటర్ మాలోతు రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని గార్లగడ్డ తండాలో శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్య ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 4.66 లక్షలతో ఫత్తేపూర్ నుంచి ఇచ్చేరితండా, సేవ్యతండా నుంచి అబ్దుల్‌నాగారం వరకు బీటీ రోడ్డు అలాగే రూ.1.60 లక్షలతో గార్ల గడ్డతండా దుర్గమ్మ ఆలయం నుంచి దేవ్లతండా వరకు బీటీ మంజూరు చేశారు. దీంతో తండాలు అభివృద్ధితో పాటు రోడ్ల సమస్య తీరిందని అన్నారు. సమావేశంలో సర్పంచ్ తులసి, మాలోతు నవీన్, గుగులోతు నాగేందర్, భూక్య విజయ్, ఊమ్లా, వెంకటేష్, చందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ బహిరంగ సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్

పాలకుర్తి టౌన్: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం జరిగే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధికి నిధులను విడుదల చేసి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న మోదీకి కృతజ్ఞతగా లక్షల సంఖ్యలో బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిరావాలి

బచ్చన్నపేట : ప్రధానీ నరేంద్ర మోదీ శనివారం హైద్రాబాద్ స్టేడియంకు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని బీజేపీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభలో పీఎం సందేశాన్ని ఇస్తారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, నాయకులు మహేష్, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సభను విజయవంతం చేయాలి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్‌లో శనివారం జరగనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ రడపాక సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి జైపాల్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బీఆర్‌ఎస్ సభాస్థలాన్ని పార్టీ బృందంతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వీటిని ప్రజలకు మరింత తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హిమ్మత్‌నగర్‌లో ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, సర్పంచ్ తాటికాయల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభానికి రావాలని ఎమ్మెల్సీకి ఆహ్వానం



చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో నిర్మించిన మల్లన్నగుడి ప్రారంభానికి రావాలంటూ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమసమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న ఆలయం ప్రారంభం, మల్లన్న పట్నాలు ఉన్నాయన్నారు. కడియం స్పందిస్తూ తప్పకుండా వస్తానని అన్నట్లు తెలిపారు. వారి వెంట సంఘం నాయకులు రామలక్ష్మణ్, కొంరయ్య, రాకేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు



స్టేషన్‌ఘన్‌పూర్: ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని, రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీ, లిక్కర్‌స్కామ్ తదితర అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయించారన్నారు. బీజేపీ కార్యకర్తలు ఒక సైన్యం లాంటి వారని, అరెస్టులు, నిర్బంధాలకు భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇనుగాల యుగేందర్‌రెడ్డి, రడపాక ప్రదీప్, తాళ్లపెల్లి కిషోర్, జాబు గణేష్, బాలరాజు, రాజ్‌కుమార్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై దంపతుల అంత్యక్రియల్లో పట్టణ నాయకులు



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

జనగామ రూరల్ : జనగామలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై శ్రీనివాస్ దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. శుక్రవారం ఎస్సై స్వగ్రామమైన గోదావరిఖనిలో అంత్యక్రియలు జరిగాయి. పట్టణ నాయకులు గాదెపాక రామచంద్రం, మేడ శ్రీనివాస్, మల్లిగారి రా జు, జక్కుల వేణుమాధవ్, తిప్పారపు విజయ్, తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి..

ఎస్సై కాసర్ల శ్రీనివాస్ దంపతులు గురువారం ఆత్మహత్య చేసుకోగా.. జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి ఆత్మకు శాంతి కలగాలని చౌరస్తా వద్ద శుక్రవారం మౌనం పాటించి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బడికె ఇందిర, దిలీప్‌రెడ్డి, ఉడుత రవి, కట్ట కృష్ణ, పాల్గొన్నారు.

భూవివాదంలో వాస్తవాలు పరిశీలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బూడిద గోపి

జనగామ రూరల్: తరిగొప్పుల మండలంలోని సోలిపురం భూ వివాదంలో ఇరువర్గాల పత్రాలు పరిశీలించి న్యాయం చేయాలని కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి అన్నారు. శుక్రవారం భూ బాధిత రైతు తాళ్లపల్లి పోషయ్య, భార్య కళమ్మ, కేజీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1997లో ముద్దసాని వెంకట్ రెడ్డి వద్ద 10 ఎకరాలు కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్‌లో పట్టా చేసుకున్నారని తెలిపారు. అప్పటి నుంచి వ్యవసాయం చేసుకుంటూ ఐదుగురి ఆడపిల్లల పెళ్లిళ్లు చేశాడన్నారు. అన్న దమ్ముల గొడవను కులాల మధ్య సమస్యలుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ మల్లేశం వాస్తవాలు పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయాలని కోరారు. భూ విషయంలో పరస్పర దాడులతో సమస్య పరిష్కారం కాదని ఉన్నతాధికారులు దృష్టిసారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాల్నె వెంకట మల్లయ్య పాల్గొన్నారు.

శామీర్‌పేటలో 'బలగం' ప్రదర్శన



శామీర్‌పేటలో సినిమా చూస్తున్న గ్రామస్తులు

జనగామ రూరల్: మండలంలోని శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగరాజు ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మానవ సంబంధాలకు అద్దం పట్టేలా తెలంగాణ యాస, భాష సంస్కృతిని బంధాలను బంధుత్వాలను చూపించిన గొప్ప చిత్రం బలగం అని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాండ్ర స్వరూప, ఉప సర్పంచ్ సంపత్ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానం చేస్తున్న గ్రామస్తులు

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండలో వార్డు సభ్యుడు శ్రీనివాస్ తల్లి అనసూర్య జ్ఞాపకార్థం గ్రామంలో గురువారం రాత్రి సొంత ఖర్చులతో బల గం సినిమా ప్రదర్శింపజేశాడు. చాలా ఏళ్ల తర్వాత గ్రామస్తులంతా ఐక్యంగా సినిమాను చూసేవిధంగా చేయడం అభినందనీయమన్నారు. సినిమా ము గిశాక వార్డు సభ్యుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంజయ్యలను సర్పంచ్ బిర్రు లక్ష్మి, ఉప సర్పంచ్ తానాజీ, నరసింహులు గ్రామస్తులు సన్మానిచారు.

లబ్ధిదారులకు 6 కిలోల బియ్యం

- ఈ నెల నుంచి పెంపు
- రేషన్ దుకాణాలకు చేరుతున్న సరుకు



జనగామ: రేషన్ లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల నుంచి రేషన్ బియ్యం కోటా పెంచాయి. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఇవ్వనున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాలోని రేషన్ షాపులకు ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నా రు.


335 షాపులు.. 1,61,239 కార్డులు

జిల్లాలో 335 రేషన్ దుకాణాలు, 1,61, 239 రేషన్ కార్డులున్నాయి. ఇందులో 10,698 అంత్యోదయ, 1,50,451 వైట్, 90 అన్నపూర్ణ కార్డులు.. మొత్తం లబ్ధిదారులు 4,86,693 మంది ఉన్నారు. కరోనా సమయంలో రేషన్ ద్వారా బియ్యం కోటా పెంచి ఉచితంగా పంపిణీ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైరస్ తగ్గుముఖం పట్టిన తర్వాత కోటా కొంత తగ్గించి ఉచితంగా బియ్యం అందిస్తున్నాయి. ఈ నెల జిల్లాకు 1,830.028 మెట్రిక్ టన్నుల బియ్యం కోటా కేటాయించారు. తెల్లరేషన్ కార్డులోని ఒక్కో లబ్ధిదారుకు 6 కిలోలు, అంత్యోదయ 35, అన్నపూర్ణ కార్డులపై 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం ఫ్లూతోపాటు కోవిడ్ భయం మళ్లీ వెంటాడుతుండడంతో అన్నిరేషన్ దుకాణాల్లో కనీస భౌతిక దూరం,అందుబాటులో శానిటైజర్, మాస్కు నిబంధన తప్పనిసరి చేయాలని జీఓలోపేర్కొన్నారు.

జిల్లాలో రేషన్ వివరాలు

రేషన్ దుకాణాలు :	335
తెల్లకార్డులు :	1,50,451
మొత్తం లబ్ధిదారులు :	4,55,175

ఉచితంగా బియ్యం పంపిణీ



జిల్లాలో ఈనెలలో రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. తెల్లకార్డు కలిగిన వారికి 6 కిలోలు, అంత్యోదయకు 35, అన్నపూర్ణ లబ్ధిదారులకు 10 కిలోల చొప్పున ఇస్తున్నాం. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా అవుతున్నాయి. లబ్ధిదారులు ఉచితంగా తెచ్చుకోవాలి.

– రోజారాణి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి

ఆరోగ్యంపై జాగ్రతలు తీసుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

జనగామ రూరల్: నిత్యం ప్రజలు తమ ఆరోగ్యంపై తగిన జాగ్రతలు తీసుకోవాలని ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ లవకుమార్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ పార్క్ నుంచి జనగామ చౌరస్తా వరకు 'వాక్ థన్' కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్యం సాత్విక ఆహారం తీసుకోవాలని, తప్పనిసరిగా గంటపాటు వ్యాయామం చేయాలని చెప్పారు. వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, సుల్తాన్ రాజా, రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌టీపీ కాగడాల ప్రదర్శన

ధర్మసాగర్ : వైఎస్‌ఆర్‌టీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు టేకుమట్ల విష్ణు మాట్లాడారు. వెంటనే లక్షా 91 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రశ్న పత్రాల లీకేజీకి పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో నాయకులు నంగునూరి రాజు, కొట్టె అనిల్‌కుమార్, మేకల నగేశ్ యాదవ్, కళ్లెపు రాజు, బండి కుమారస్వామి, కనుకుంట్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాటేడులో దుప్పట్ల పంపిణీ



తొర్రూరు రూరల్: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ ఛార్టర్ అధ్యక్షుడు సూరం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడులో లయన్స్‌క్లబ్ ఆఫ్ టీచర్స్ ఆధ్వర్యంలో సర్పంచ్ వల్లపు శోభతో కలిసి పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పినాకపాణి, టీచర్స్ అధ్యక్షుడు రాయిపెల్లి యాకయ్య, ప్రతినిధులు సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి, బాతుక బుచ్చిరాములు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణం

రాయపర్తి: యాభై ఏళ్లుగా కాలినడకన కూడా వెళ్లలేని దుస్థితుల్లో రవాణా సౌకర్యాల పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న టేకులగూడెం గిరిజనుల స్వప్నం సాకారం కానుంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రూ.90 లక్షలతో బాలాజీతండా గ్రామ పంచాయతీ పరిధి టేకులగూడెంకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాగా రవాణా సౌకర్యాల మెరుగు కోసం కావాల్సిన స్థల సేకరణ కోసం తండావాసులు స్వచ్ఛందగా రూ. 8 లక్షల విరాళాలు సేకరించడం వారి ఇబ్బందులకు నిదర్శనం ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీర్ కౌసల్య హనుమా మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతూ తండా నుంచి వేరే గ్రామానికి వెళ్లే వారమని, మాకు ఉన్న ప్రధాన సమస్య తీర్చడంలో మంత్రి దయాకర్‌రావు కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అజ్మీర సరిత శ్రీనివాస్, అజ్మీర్ యాకూబ్, కిషన్, హరిసింగ్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.